సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 03 మార్చి 2025 : పేజీలు 8

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని తెలుపుతుంది కాలనీ బసాపురం గ్రామంలో నివాసముంటున్న తొర్రివేముల నాగరాజు(35) యువకుడు ఆదివారం గ్రామ సమీపంలోని వ్యవసాయ భూములు పక్కన ప్రవహించే కాలువలలో చేపల వేటకు వెళ్ళగా విద్యుత్ తీగలు నీటిలో పడి ఉండడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు యువకుడు తండ్రి గురవయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుడి తండ్రి అందించడం ఫిర్యాదు మేరకు స్థానిక ఏ ఎస్సై గుర్రప్ప తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని వివరాలను పరిశీలించి విచారణ చేపట్టారు మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు వివరాలలోకెళితే మృతి చెందిన నాగరాజు అనే వ్యక్తి బసాపురం గ్రామంలో నివాసము అంటూ జెసిబి డ్రైవర్ గా జీవన కొనసాగిస్తూ ఉండేవారని ఆదివారం కావడంతో చేపలు వేటకు వెళ్ళి ఇలా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు పగిలి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# వేసవి ప్రారంభంలోనే భానుడి ప్రతాపం



### 40 డిగ్రీలకు చెరువలో గరిష్ట ఉష్ణోగ్రతలులి
### రాత్రిపూట పెరగనున్న టెంపరేచర్
### అధికమవుతున్న కరెంట్ వినియోగం
### వాతావరణ మార్పులతో వ్యాధులకు అవకాశం
### జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు

**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజకవర్గ వ్యాప్తంగా మైలవరం, పెద్దముడియం, ఎర్రగుంట్ల, ముద్దనూరు పలు మండలాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. వేసవి ప్రారంభం కాకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పలు ప్రాంతాలలో 40 డిగ్రీలకు చెరువగ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. తేమ శాతం తగ్గడంతో జనం ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మధ్యాహ్నం వేళలో భగభగ మండుతున్న ఎండను చూసి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు ఇలా ఉంటే వచ్చే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరిగిపోతున్నాయి. ఏసీలు కూలర్లక వాడకం మిగతా 2పేజీలో

# ఎమ్మెల్యే చొరవతో .. అమృత్‌లో కదలిక!



- పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాలు
- రంగంలోకి దిగిన జీపీఆర్ సంస్థ ప్రతినిధులు
- పైప్ లైన్ కనెక్టివిటీ పరిశీలన
- సకాలంలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు

**కడప, మేజర్‌న్యూస్ :** కడప పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని స్థానిక శాసన సభ్యురాలు ఆర్.మాధవి రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రత్యేక నిధులు ఇవ్వాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవిలో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆమె హెచ్చరికలతో కడప నగర పాలక సంస్థ అధికారుల్లో కాస్త చలనం కనిపిస్తోంది. అమృత్ పథకం కింద చేపట్టిన ఫేజ్-1 పనులను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. గత పది రోజులుగా ప్రధాన పైప్ లైన్ కనెక్టివిటీ పరీక్షలు చేపట్టారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగున్నర లక్షలమంది పైగా జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం 57.10 ఎంఎల్‌డి (మిలియన్ లీటర్ పర్ డే) డిమాండుకుగాను 50.92 ఎంఎల్‌డీ సరఫరా అవుతున్నాయి. ఇంకా 6.18 ఎంఎల్డీ లోటు ఉన్నట్లు అధికారిక నివేదికలను బట్టి తెలుస్తోంది. నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు రెండు, మూడు రోజులకొకసారి నీళ్లవ్వడం జరుగుతోంది. అయితే రానున్న వేసవిలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మిగతా 2పేజీలో



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా
# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### డీఈఓ షేక్ షంషుద్దీన్



**కడప ఎడ్యుకేషన్:** జిల్లావ్యాప్తంగా ఈ నెల 17 నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్‌లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు కృషి చేయాలని డీఈఓ షేక్ షంషుద్దీన్ పేర్కొన్నారు. పది పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో పాటు ఎంఈఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి అవకతవకలకు చోటివ్వకుండా పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఆరోపణలకు తావు లేకుండా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు కూడా ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. దీంతో పాటు పరీక్షా కేంద్రాలలోకి సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మిగతా 3పేజీలో

# ఎట్టకేలకు కల్వర్టలకు మోక్షం

### ఆర్అండ్‌బి పరిధిలో నిర్మాణం


2లో

# వేసవి ప్రారంభంలోనే- భానుడి ప్రతాపం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో కరెంటుకు డిమాండ్ పెరిగిపోతుంది. ఎండలు ఉక్కపోత దాటికి తాలలేక ప్రజలు ఏసీలు, కూలర్లు వినియోగిస్తున్నారు. చలికాలం పోయి వేసవి వచ్చేస్తున్నది. దీంతో పాటు సీజనల్ వ్యాధులు కూడా దరి చేరే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్లే ముందు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు.ఆరు బయట పనిచేసే వారు సూర్యరశ్మి నుండి కాపాడుకునేలా జాగ్రత్త పడాలని నీళ్ళు తాగాలని ఎక్కువగా నిమ్మరసం కొబ్బరినీళ్లు లాంటి ద్రవప్రదార్థాలు తీసుకోవాలని అంటున్నారు. తెలుపు రంగు,లేత రంగు, పలుచని కాటన్ వస్త్రాలు ధరించాలని తలకు వేడి తగలకుండా టోపీ పెట్టుకోవాలని ఓఆర్ఎస్ ద్రావణం తాగితే వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు అంటున్నారు. చంటిపిల్లలు, గర్భిణీలు వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వడగలుపులకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచనలు ఇస్తున్నారు. వడదెబ్బకు గురైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకోవాలని కాపీలు,టీలు అధిక వేడి సమయం లో తీసుకోకూడదని హెచ్చరిస్తున్నారు. చలికాలం ముగుస్తున్నది వేసవి సమీపిస్తున్నది కాలం మారుతున్నడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్నపిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని రానున్న రోజుల్లో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యే చొరవతో.. అమృత్‌లో కదలిక!

(మొదటి పేజీ తరువాయి)


అమృత్ 1.0 ఫేస్-1 కింద కడప తాగునీటి సరఫరా పథకం కోసం రూ.43.82 కోట్లు మంజూరుకాగా, రూ.25.938 కోట్లు విడుదలైంది. కాగా, రూ.26.31 కోట్ల ఖర్చుతో 62.46 శాతం పనులే పూర్తయ్యాయి. 2018లో మొదలైన పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జీపీఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పనుల్ని చేపట్టింది. ఒప్పందం ప్రకారం రెండేళ్లలో అంటే 2020, ఫిబ్రవరిలోగా పనులు పూర్తి చేయాలి. ఆ సంస్థ పనులు పూర్తి చేయకపోవడంతో అధికారులు గడువు పెంచుతూ వచ్చారు. తాజాగా 2025 వరకు గడువు పెంచారు. అయినా ఎడాది కాలంగా పనులు పూర్తిగా మందగించాయి. పేజ్-1 కింద కడప నగరంలోని 6 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉండగా, చిన్నచౌకు, తిలక్ నగర్ ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణం మొదలు కాలేదు. పాతకడపలోని మోడమీది పల్లి, శంకరాపురం, ప్రకాశ్ నగర్, నకాశ్‌లో చేపట్టిన 4 ట్యాంకుల నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యాయి. వీటికి లింగం పల్లి వాటర్ వర్క్స్ నుంచి వేసిన ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని ఎక్కించాల్సి ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో పైప్ లైన్ అనుసంధాన పనులు పూర్తి కాలేదు. వాస్తవానికి కడప నగరంలోని ప్రతి పౌరుడికీ ప్రతిరోజూ 135 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలన్నది అమృత్ పథకం లక్ష్యం. ఇందులో భాగంగా పెన్నానది నుంచి గ్రావిటీ పంపింగ్ మెయిన్ 3.1 కిలోమీటర్ల మేర వేయాల్సి ఉంది. అయితే 60 మీటర్ల మేర ఇంకా పెండింగ్ లో ఉంది. ఒక కిలోమీటరు మాత్రమే పైప్ లైన్ పరీక్షించినట్లు తెలుస్తోంది. 9.9 కిలో మీటర్ల గ్రావిటీ లైన్ వేయాల్సి ఉండగా, 7.70 కిలోమీటర్లు పూర్తి చేశారని అధికారులు చెబుతున్నారు. అందులో కేవలం 700 మీటర్ల లైన్ మాత్రమే పరీక్షించారు. నాలుగు కిలోమీటర్ల మెయిన్ పంపింగ్ దాదాపు పూర్తి చేశారు. అయితే ఇప్పటివరకు పరీక్షలు మాత్రం నిర్వహించలేదు. పైప్ లైన్ పరీక్షలు పూర్తి చేయకుండా పైపుల ద్వారా నీటిని సరఫరా చేయటం సాధ్యం కాదు. ఈ పని నిర్వహణలో అధికారులు, కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. అయితే ఎమ్మెల్యే మాధవి రెడ్డి చొరవతో పైప్ లైన్ లీకేజీ పరీక్షలను ప్రారంభించారు.

**రంగంలోకి దిగిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి..**

కడప పట్టణంలో రానున్న వేసవిలో ఎదురుకానున్న నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి రంగంలోకి దిగారు. తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు ఆమె తీవ్రంగా శ్రమిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో అమృత్ 1.0 ఫేస్-1 కింద చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సంకల్పించారు. నిధుల కొరతను అధికమించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కడప నగర నీటి సమస్యను తీసుకెళ్లారు. పూర్తి చేసేందుకు గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయలేదని, అందువల్లే పనుల్లో జాప్యం జరుగుతోందని ఆమె ఆరోపిస్తున్నారు. నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్న ఎమ్మెల్యే ఇటీవల సీఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనిపై సీఎం కూడా సానుకూలంగానే స్పందించినట్లు సమాచారం. మరోవైపు పెండింగ్ పనులపై సమీక్షించి వాటిని సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో కార్పొరేషన్ అధికారులు, జీపీఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పది రోజులుగా పెన్నానది నుంచి గ్రావిటీ పంపింగ్ పైప్ లైన్ తోపాటు నగరంలోని కనెక్టివిటీలను పరిశీలిస్తున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను పరీక్షించి వాటికి నీటిని పంపింగ్ చేయడంతో పాటు, ఏ ఏ ప్రాంతాల్లో కనెక్టివిటీ, లీకేజీ సమస్య ఉందో గుర్తిస్తున్నారు. వాటిని వెంటనే పరిష్కరిస్తున్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డిలు నిత్యం అధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ ఏడాది తాగునీటి ఎద్దడి లేకుండా నగర ప్రజలకు అవసరమైన మేరకు మంచినీటిని అందించాలని వారు సంకల్పించారు. ఆ మేరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే చొరవను నగర ప్రజలు హర్షిస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పులివెందుల వైకాపా నాయకులు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్** : కడప పట్టణంలో మాధవి కన్వెన్షన్ సెంటర్ ఫంక్షన్ హాల్‌లో కీర్తిశేషులు పాలెం మహేశ్వర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, గౌతమ్ రెడ్డిల వివాహ మహోత్సవానికి వేడుకలకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వలెపు వరప్రసాద్, పులివెందుల పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి, హాజరై వధూవరులను దీర్ఘసుమంగళీభవ, నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో హాజరైన వారితో కాసేపు వారు ముచ్చటించారు. వివాహ వేడుకల్లో కొండేటి పల్లె నాయకుడు రాజారెడ్డి ,వైఎస్ఆర్సిపి నాయకులు పద్మనాభ రెడ్డి , ప్రవీణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, లు పాల్గొన్నారు.

## ఢిల్లీ కొడవలితో యువకుడి పై దాడి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె సమీపంలో తోటల మధ్య మట్టిని తోలకూడదు అని వాదించినందుకు మణికంఠ అని యువకుడిపై సాదావల్లి, అక్కరమ్మ లు ఢిల్లీ కొడవలితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకో వడం జరిగింది. గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్సలకు ఆసుపత్రికి తరలించారు ఈ విషయాలపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గోపవరం గ్రామపంచాయతీలోని ఎస్టీ కాలనీలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం



**గోపవరం, మేజర్‌న్యూస్:** ఈ రోజు గోపవరం గ్రామపంచాయతీ ఎస్టీ కాలనీ నందు కమిషనర్ ఆదేశాల మేరకు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ క్యాంపెయిన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా ఎస్టీ కాలనీ నందు ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వెళ్లి డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తూ వారికి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు డస్ట్ బిన్ లో గాని సంచులలో కానీ తడి చెత్త పొడి చెత్తను చెత్తను వేరు చేస్తూ వేసి ఉంచి ఉదయాన్నే గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వవలయునని కార్యక్రమంలో చెబుతూ ఈ కార్యక్రమానికి గోపవరం మండలం విస్తరణాధికారి హసీనా బేగం మేడం గారు పంచాయతీ కార్యదర్శి విజయ కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన భూమిరెడ్డి రామ సుబ్బారెడ్డి గారు కోఆర్డినేటర్ మాధవ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కల్వర్టలకు మోక్షం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు-పెద్దపసుపుల రోడ్డులో రహదారులు భవనాల శాఖకుంగిపోయిన కల్వర్టులకు నిధులు మంజూరు చేసింది ఈ రహదారిలోనిసోమాపురం-వెంగళాయపల్లె గ్రామాల మధ్య రెండు కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి ఒకచోట కల్వర్టు పూర్తిగా కుంగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది చాలా రోజులుగా వాహనదారులకు ఇబ్బందిగా మారడంతో ప్రొద్దుటూరు ఆర్ అండ్ బి అధికారులు కుంగిపోయిన కల్వర్టులకు నూతనంగా పైపు కల్వర్టుల నిర్మాణానికి అంచనాలు రూపొందించారు.ఎట్టకేలకు రహదారులు భవనాల శాఖ రెండు కల్వర్టుల నిర్మాణానికిరూ15 లక్షల నిధులు మంజూరు చేసింది.ఈ కల్వర్టులకు టెండర్లు పిలిచి గుత్తేదారుకు పని అప్పగించారు ఇప్పటికే ఒక పైపు కల్వర్టు నిర్మాణం పూర్తయింది.రెండో కల్వర్టు నిర్మాణం కూడా సంబంధిత గుత్తేదారు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు జమ్మలమడుగు-పెద్ద పసుపుల రోడ్డు నుండి ప్రొద్దుటూరు- చాగలమర్రి రోడ్డుకు ఈ రహదారి అనుసంధానం చేయడం వల్ల ప్రతినిత్యం వాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి ఈ కల్వర్టుల నిర్మాణం వల్ల వాహనదారులకు ఇబ్బందులు తీరనున్నాయి.

## పోరుమామిళ్లకు ఉర్దూఘర్ కమ్ షాదిఖానా మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికి ముస్లిం సోదరుల కొరకు ఉర్దూఘర్ కమ్ షాదిఖానా మంజూరైనట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ శాఖ నుండి దాదాపు కోటి1.50 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల ముస్లిం సోదరులు చాలా రోజుల నుండి ఈ విషయంపై రాజకీయ నాయకుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎవరూ నెరవేర్చలేదన్నారు. ఈ విషయంపై బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి అధికారంలోకి వచ్చిన 8 నెలలకే షాదిఖానాను మంజూరు చేయించినందుకు విజయమ్మకు, రితేష్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో షాదిఖానాను మంజూరు చేయించిన విజయమ్మ, రితేష్ రెడ్డి లకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ భాష, మాజీ వైస్ ప్రెసిడెంట్ లేక్ మిషన్ షరీఫ్, పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు తోట వెంకటయ్య, లక్ష్మణ్ రావు, చెన్ను రమణ, ధర్వేష్, జిలాని, మొగల్ రహమతల్లా, మౌలా, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో కనపడని లేబర్ ఆఫీస్ : అధికారులు తక్షణమే స్పందించాలి సిఐటియు డిమాండ్

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** సిఐటియు టౌన్ కార్యదర్శి దాసరి విజయ్ మాస్టర్ వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో వేల సంఖ్యలో కార్మికులు ఉన్నారు. వారికున్న అనేక సమస్యలు పరిష్కరించడానికి అందుబాటులో లేబర్ ఆఫీసర్లు లేకపోవడం కార్మికులకు తీరని లోటుగా కనిపిస్తుంది వెంటనే సంబంధిత అధికారులు స్పందించి జమ్మలమడుగులో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ ఆఫీస్ లేనందున యాజమాన్య వర్గం. కార్మికుల శ్రమను నిలువు దోపిడి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో జమ్మలమడుగు టౌన్ ప్రాంతంలో పెద్ద పెద్ద భవంతులలో అనేక రంగాల వ్యాపారాలు వెలిశాయి వాటిలో కొన్ని వస్త్ర దుకాణాలు, సూపర్ మార్కెట్లో, ఇవే కాకుండా హొటల్లు,అధిక సంఖ్యలో టీ షాపులు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్స్, ఇలా అనేక వాటిలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి పని భద్రత కల్పించకుండా కార్మికులతో పని చేయించుకోవడానికి లేబర్ ఆఫీసర్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నెలకు 4000. నుండి 9000 వేలు రు.వరకు జీతాలు ఇస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో కూడా ఇంతకు మించిన ఘోరం జరుగుతుందని తెలిపారు. సంబంధిత మేస్త్రీలు వయసుతో నిమిత్తం లేకుండా చిన్న పిల్లలతో సహా పని చేపిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ మేస్త్రీలు కూడా ఎలాంటి నియమాలు పాటించకుండా వందల కొద్ది కార్మికులతో పని చేపిస్తున్నారని తెలిపారు. కార్మికులకు ఏదైనా అపాయం జరిగితే ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జమ్మలమడుగులో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేసి కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కమిటీ సభ్యుడు. ఏ.వినయ్ కుమార్. మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న పాల్గొన్నారు.



# ఏఐటియుసి పోరాట ఫలితమే ఆశాలకుగ్రాట్యూటీ చెల్లింపు

**180 రోజులు ప్రసూతి సెలవులు - పదవీ విరమణ వయసు 62 సంవత్సరములకు పెంపు. ఏఐటీయూసీ జిల్లా సమితి హర్షం - ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ హర్షం.**




**కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ 1.50 లక్షల వరకు లబ్ధి చేకూర్చడాన్ని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ హర్షించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇచ్చే వేతనాలు సరిపడలేదని టిడిపి కూటమి ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను మర్చిపోవడం సరైనది కాదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు, ఆశా రికార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఉచితంగా 10 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీలను భర్తీ చేసి పని భారం, యాప్ లు తగ్గించాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఏ.ఎన్.ఎం నియామకాల నోటిఫికేషన్ జారీ చేసి ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఏ.ఎన్.ఎంగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రా ట్యూటీ, మెటర్నిటీ సెలవులు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంచడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి సి.అమ్ములు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ వార్షికోత్సవం

**జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి**




**కడప, మేజర్‌న్యూస్ :** సమాజ సేవ అంటే కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, అది మన ఆత్మసంతృప్తి అని మరియు సమా జాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్నేహం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రస న్న అన్నారు. కడప స్థానిక ఐటిఐ సర్కిల్ బాలాజీ నగర్ నందు నిర్వ హించిన జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి రెండవ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జేబీవీఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజంగా ప్రేరణనిచ్చే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన అదేమ్మ మాట్లాడుతూ సమాజంలో యువతీ, యువకులు ఇలా స్వచ్ఛందంగా కలిసి పని చేయడం ఒక మంచి అభివృద్ధికి శ్రీకారంచుడుతుందని అన్నారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ సంస్థలో నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ అన్నమిత్ర, ఔషధ సమర్పణ, పశు పరచర్య, పర్యావరణ, ఆలంబన, కిమద్రల గూర్చి మరియు వాటితో సమాజాన్ని అందిస్తున్న సేవలను గూర్చి వివరించారు మరియు పేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సేవ చేసి సమాజంలో సానుకూల మార్పులకొరకై నడుం ముగించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రసన్న మరియు ఆదెమ్మల చేతుల మీదుగా సంస్థలో నిరంతరం కృషి చేస్తున్న సభ్యులందరికీ ప్రశంసాపత్రం మరియు మేమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలోని మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండలంలోని 33/11కె.వి.3 సబ్ స్టేషన్ల పరిధిలో వున్న వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించ గలరని బ్రహ్మంగారిమఠం విద్యుత్ ఏ.ఈ. రవిశంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 132/33 కె.వి. సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బి.మఠం, మల్లేపల్లె, టి.చౌదరివారిపల్లె సబ్స్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రైతులు,ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఈ విషయాన్ని గమనించి మాకు సహకరించ గలరన్నారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళాయప్ప ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఏ.ఈఓ ప్రకటనలో తెలిపారు.

## ఆటో, మోటార్ సైకిల్ ఢీ ఒకరికి గాయాలు

**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్ద నూరు మండలంలోని గంగాదేవి పల్లె వద్ద ఒక గూడ్స్ క్యారియర్ ఆటో, మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలైనట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దస్తగిరి వివరించారు.

## డీఎస్సీ- 2003 నూతన కార్యవర్గం..



**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరం జిల్లా పరిషత్ ఆవరణంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు గుజ్జల తిరుపాల్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన అంశాల అనుగుణంగా ఓపి ఎస (పాత పింఛన్ స్కీమ్)సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో దాదాపు 11వేల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు ఓపిఎస్ సాధించడమే ధ్యేయంగా 2003 డీఎస్సి ఫోరం రాష్ట్రస్థాయి నాయకత్వానికి అనుబంధంగా వైయస్సార్ కడప జిల్లా ఫోరం ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా గుజ్జలతిరుపాల్, ప్రధాన కార్యదర్శి కావేటి ఉదయభాస్కర్, ట్రెజరర్ కురుకూటి సుధాకర్, కార్యవర్గ సభ్యులు మిద్దె ప్రవీణ్ కిరణ్,బండి.నాగేశ్వర్ రెడ్డి,కందుకూరువీరప్రతాప్, కె.సునీత, వి.సుమలత, ఎస్.కరీమున్నీస, జి.సునీత ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

**కడప, మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలోఅర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## క్రికెట్ పోటీలో విజేతలు బహుమతులు పంపిణీ



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఈరోజు బద్వేల్ వెటర్న్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప వైయస్సార్ రాజారెడ్డి స్టేడియంల జరిగిన టోర్నమెంట్లో అసోసియేషన్ ప్రెసిడెంట్ గానుగపెంట రమేష్ బాబు టీం, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెద్ది సుధాకర్ టీం, డాక్టర్ నిత్యానంద్ టీం, టీచర్స్ నసీం భాష టీం ఆదివారం వైయస్సార్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం కడప టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఇందులో బద్వేల్ డాక్టర్స్ టీం విన్నర్స్ గా నిలిచింది రన్నర్స్ గా బద్వేల్ అసోసియేషన్ టీం ప్రెసిడెంట్ నిలిచింది. టోర్నమెంట్లో మ్యాన్ అఫ్ ది సీరిస్ ఎస్ వెంకట శివకుమార్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా బి రామకృష్ణ యాదవ్, బెస్ట్ బౌలర్‌గా డాక్టర్ చక్రధర్ రెడ్డికి బహుమతులు అందజేయడం జరిగింది. విన్నర్స్ రన్నర్స్ అందరికీ మెమొంటోళ్లు అందజేశారు.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నపత్రాలను సకాలంలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. డిప్యూటి ఈఓలు రాజగోపాల్రెడ్డి, మీనాక్షి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చీఫ్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లదే కీలకపాత్ర అన్నారు. ఎంఈఓలు కూడా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ విజయ భాస్కర్రెడ్డి, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ సాంబశివారెడ్డి, ఎగ్జామి నేషన్ సెక్షన్ అసిస్టెంట్ రమేష్ తోపాటు ఛీఫ్ డిపార్టుమెంట్ ఆఫీసర్లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# నేడే ఇంటర్ ఓపెన్ ఎగ్జామ్స్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది సంబంధిత పరీక్షలు మూడవ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు కూడా ఉదయం తొమ్మిది గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 37 పరీక్ష కేంద్రాల లో 6523 మంది అభ్యాసకులు పరీక్షలను వ్రాయనున్నారు పరీక్షకు హాజరయ్యె అభ్యాసకులు తమ హాల్ టికెట్లను ఎ1 సెంటర్ నుంచి లేకుంటే ఏపీ స్కూల్ సొసైటీ అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకొని హాజరు కావచ్చు అని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# స్నేహబంధం మరపురాని గొప్ప అనుబంధం

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** విద్యార్థి భవిష్యత్తు తాను చదివిన చదువుపై కంటే విద్యార్థి స్నేహం పైనే ఆధారపడి ఉంటుంది అనడంలో సందేహం లేదు 100 పుస్తకాల కన్నా ఒక మంచి స్నేహితుడు మిన్న అనే నానుడి ఎప్పటికీ నిజమే అవును మీరు విన్నది నిజమే ఒక మంచి స్నేహితుడు తో స్నేహం చేస్తే మంచి ఆలోచనలు మంచి నడవడిక మరియు మంచి ప్రవర్తన మార్గాన్ని అనుసరిస్తారు ఇది ముమ్మాటికి నిజం ప్రపంచంలో కులమతం వయోపరిమితి ప్రాంతీయ వేదం లేనిది అది ఏదైనా ఉందంటే అది ఒక స్నేహం మాత్రమే అని ముమ్మాటికి చెప్పవచ్చు ఈ ప్రపంచంలో ధనికులను పేదలను కలిపేది స్నేహం మాత్రమే కులాలను మతాలను కలిపేదే స్నేహం ఒక్కటే బాల్య నుంచి వృద్ధాప్యం వరకు కష్ట సుకాలలో తోడుగా నిలుస్తూ కడవరకు తోడుగా వచ్చేది స్నేహం ఒక్కటే కష్టసుఖాలలో మార్గాన్ని చూపే మార్గదర్శి స్నేహితుడే స్నేహితులతో కలిసి ఉండే ఆనందం వర్ణనాతీతం అందుకే మంచి స్నేహితుని మించిన ఆస్తి లేదంటారు మనిషికి ఎంత డబ్బు ఉన్నా బాధలో ఉన్నప్పుడు సంతృప్తిని ఇవ్వలేదు అదే ఒక మంచి స్నేహితుడు ఉంటే నీ బాధలన్నీ మరిపించి బాల్యాన్ని గుర్తు చేస్తూ బాధను మరిపించే ప్రయత్నం చేస్తాడు. ఇంతటి గొప్ప స్నేహంపై ఎందరో కవులు వందలాది పాటలు ఎన్నో భాషల్లో రాశారు ఆ పాటలోని మాధుర్యాన్ని అర్థం చేసుకోగలిగితే ఎవరు స్నేహాన్ని విడిచి పెట్టరు ప్రాణ స్నేహితులను మర్చిపోరు ప్రజలు దేశాలు సంస్కృతులు వ్యక్తుల మధ్య స్నేహం శాంతి ప్రయత్నాలను ప్రేరేపించగలదని అలాగే సమాజాల మధ్య వంతెనలను నిర్మించగలదనె ఆలోచనతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2011వ సంవత్సరం ఆగస్టు ఆరవ తారీఖున అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని ప్రకటించింది మన జీవితంలో లక్షల కోట్ల కన్నా ఆత్మీయ అనురాగాలతో కూడిన స్నేహాన్ని జీవితాంతం కొనసాగించడం ఎంతో అవసరం స్నేహానికి ఎల్లలు కులాలు మతాలు ఉండవు ఎటువంటి సమస్యకైనా స్నేహితుడితో పొరపచ్చాలు లేకుండా చర్చించుకుని అవకాశం ఒక స్నేహితుడు దగ్గర ఉంటుంది స్నేహంలో ఎక్కువ తక్కువలు ఉండవు మనం బాల్యంలో చేసిన అల్లరి అప్పుడప్పుడు గుర్తుచేసే మంచి హాస్య నటుడు కూడా స్నేహితుడే అప్పుడప్పుడు పాఠశాలలో



స్నేహితులతో గడిపిన సంఘటనలన్ని గుర్తు చేసుకొని మనకు మనమే ఆనందపడతాం అది తీపి జ్ఞాపకం ఎప్పుడైనా చాలా రోజుల తర్వాత స్నేహితుడు కనిపించిన క్షణం అపురూపంగా ఆప్యాయంగా పలకరిస్తే గతంలో మన బాల్యాన్ని గుర్తు చేస్తుంది తెలిసి తెలియక క్లాస్ రూమ్ లో చేసిన అల్లరి గుర్తు చేసుకుంటూ నవ్వుకునే సందర్భం ఎంత హాయినిస్తుందో ఆ రోజుల్లో స్నేహితులతో ఆడుకున్న ఆటలు నేటికీ మదిలో పదిలం ఆదివారం కోసం ఆత్రుతగా ఎదురు చూస్తూ ఆడుకునే వారం కాలి అగ్గిపెట్టెలతో పత్తాలాట కాళీ సారా పాకెట్లతో బంతాట గోలీలాట జిల్ల గోన చింత గింజలతో దాడి ఆట కోకో కబడ్డి తొక్కుడు బిల్ల పిక్కలాట ఒంగోడు దూకుడు దాగుడుమూతలు ముక్కుగీసుడు దొంగ పోలీసు దూకుడు బిల్లా ఉప్పుబేరా తడట తుడవు పైసల్ కమ్ముడు పైసలాట నీడలు తొక్కుడు కూర అంట బువ్వంట ఇవన్నీ మధుర జ్ఞాపకాలు వేసవికాలంలో ఈత సరదా పండ్ల కోసం స్నేహితులతో కంచెలమ్మేటి తిరిగె గొప్ప అనుభూతి అద్దె సైకిల్ తొక్కి ఊళ్లో బుల్లెట్ బండి మీద తిరిగినంత ఆనందం ఉండేది కానీ ఈ రోజుల్లో ఎవరింట్లో వారు టీవీలు మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప స్నేహితులతో గడిపేవారు లేరు కోట్లు పెట్టిన కొనలేని ఆనందాన్ని ఉచితంగా పొందే అవకాశం ఒక స్నేహాని కే ఉంది దొరకనిచోట స్నేహాన్ని వెతికే కన్నా దొరికిన చోటా స్నేహాన్ని వదలకు మిత్రమా ప్రాణం ఉన్నంతవరకు మంచి స్నేహాన్ని మరువకు నేస్తమా..

# వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

**ముఖ్యఅతిథిగా – హరి నారాయణ స్వామి**



**వల్లూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరులో అభ్యుదయ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వల్లూరు ఆధ్వర్యంలో కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త వారు ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజలకోసం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ముఖ్య అతిథులు ముఖ్యఅతిథిగా రాజ్య లక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరి నారాయణ స్వామి ప్రారంభించారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ వంశీ విహారి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి చరిత లు ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బిపి,రక్త పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. క్యాన్సర్,షుగర్, బిపి, థైరాయిడ్, పక్షవాతం, జ్వరాలు, కిడ్నీ,లివర్ సమస్యలపై డాక్టర్ వంశీ విహారి అవగాహన ప్రజలకు కల్పించారు. వివిద వ్యాధులకు సంబంధించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. డాక్టర్ సాయి చరిత మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన వ్యాధులుగురించి వివరించారు. అనంతరం మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మరింత మెరుగైన వైద్యం సేవల కోసం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ద్వారక హోటల్ వెనకవైపు ఉన్న కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో సంప్రదించాల్సిందిగా సూచించారు. తమ హాస్పిటల్ నందు 24 గంటలు క్యాన్సరు,ప్రెగ్నెన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వల్లూరు ప్రతినిధులు, రేపటి మార్పు కోసం మనమందరం కృషి చేస్తాం చైర్మన్ వంకధార ఆంజనేయులు (అంజి), అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు, స్థానిక ప్రజా సేవకులు తాడిగొట్ల రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మహేష్, సాయి వెంకట్, యుగంధర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, గౌస్ బాషా, నాని, కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహజసిద్ధం..ఆరోగ్యం భద్రం

## ఫిబ్రవరి మాసాంతం నుంచే మండుతున్న ఎండలు – జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి మాసాంతం నుంచే ఎండలు మండిపోతున్నాయి.ఉదయం 9 గంటలయ్యిందంటే చాలు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.భానుడి ప్రతాపానికి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ క్రమంలో సహజసిద్ధంగా లభించే కొన్ని రకాల పానీయాలు,ఆహార పదార్థాలు తీసుకోవడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే కొబ్బరిబొండం, చెరుకురసం,వివిధ రకాల పండ్ల రసాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నీటి శాతం ఎక్కువగా లభించే కీరదోసతో ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నందున ప్రజలు శీతలపానీయాలపై మొగ్గు చూపకుండా చెరుకురసం, నిమ్మరసం,కొబ్బరిబొండం తోపాటు ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే వాటిని తీసుకోవటం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**పోషకాల గని.. కొబ్బరిబొండం..**

ఎండాకాలంలో వేసవి తాపం నుంచి తక్షణ ఉపశమనం పొందాలన్న అలసట నుంచి తక్షణ శక్తిని పొందాలన్న తప్పనిసరిగా కొబ్బరి నీళ్లు తాగాల్సిందే.మనిషి అనారోగ్యానికి గురైతే గ్లూకోజ్ ఎక్కిస్తారు. గ్లూకోజ్‌లో ఉండే పోషకాల కంటే అధికంగా కొబ్బరిబొండంలో లభిస్తాయని వైద్యులు చెబుతున్నారు. దీంతోపాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.రక్తాన్ని శుద్ధి చేసే గుణం కొబ్బరి నీళ్లలో ఉంటాయి. కడుపులో అప్పుడప్పుడు వచ్చే మంటలను తగ్గించడానికి టానిక్‌లా పనిచేస్తుంది.మనిషి శరీరంలో లవణాల శాతాన్ని పెంచడానికి కూడా ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడుతాయి. కొబ్బరినీళ్లను ఎప్పుడైనా ఎవరైనా తాగవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు.కొబ్బరిబొండంలో సోడియం, పొటాషియం, క్యాల్షియం,ఫాస్ఫరస్,ఐరన్, సల్ఫర్, క్లోరైడ్, ప్రొటీన్స్, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.పాలలోని ప్రొటీన్ల కంటే కొబ్బరి నీళ్లలో ఎక్కువగా ఉంటాయని..శరీరంలో లవణాల శాతం పడిపోయినప్పుడు ఈ నీళ్లను ఉపయోగించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మూత్రపిండాల సమస్య ఉంటే కొంతమేరకు తగ్గించాలి. మార్కెట్‌లో దొరికే వివిధ రసాయనాలతో తయారుచేసిన చల్లని పానీయాల కంటే వంద రెట్లు ఆరోగ్యం పంచే కొబ్బరిబొండం మేలని అంటున్నారు.

**దివ్యౌషధం.. చెరుకు రసం..**

అనాదిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి.ప్రస్తుతం పల్లె, పట్టణం తేడా లేకుండా చెరుకు



రసాన్ని విక్రయిస్తున్నారు.ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని మండుటెండల నుంచి ఉపశమనం పొందేందుకు చెరుకు రసం ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు అంటున్నారు.

**ఉపయోగాలు..**

చెరుకు రసంతో అలసట తీరడమే కాకుండా మూత్ర సమస్యను నివారిస్తుంది. రక్తంలో చక్కెర శాతం తగ్గి,కళ్లు తిరుగుతున్నట్లు అనిపించినప్పుడు చెరుకు రసం తాగితే ఉపశమనం పొందవచ్చు. ఇందులో కొద్దిగా నిమ్మ రసం కలిపి తాగితే జీర్ణశక్తి సులువవుతుంది. చెరుకు రసంలో ఉత్తమ రకం లోహం లభ్యమవుతుంది.అది త్వరగా రక్తంలో కలిసిపోయి రక్తహీనతను దూరం చేస్తుంది. చెరుకు రసాన్ని మరిగించి తాగినట్లయితే మలబద్ధకం ఉండదు.చెరుకు రసంలో అల్లం కలిపి తాగితే గొంతు గరగర నుంచి ఉపశమనం పొందవచ్చు. పచ్చకామెర్లను చాలా వరకు కంట్రోల్ చేస్తుంది.ఇందులో విటమిన్ బి ఉన్నందున దీన్ని సర్వశ్రేష్టమైన సర్వ్ టానిక్ అని అంటారు.వాంతులు అయినప్పుడు దీన్ని తాగితే సమస్యను నివారిస్తుంది.

**ఆరోగ్యధార.. కీర..**



మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అతి తక్కువ ధరకు లభించే వాటిల్లో కీరదోస ఒకటి. ఇది వేసవితాపం నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోడ్ల పక్కన,తోపుడు బండ్లపై లభించడంతో పాటు కూరగాయల మార్కెట్‌లో కూడా కీర దోసకాయలు విరివిగా లభిస్తాయి.కీరదోసను భోజనంలో తీసుకోవడం ద్వారా కూడా ఎన్నో లాభాలున్నాయని వైద్యాధికారులు తెలియజేస్తు న్నారు. కీరదోస ఎండ నుంచి ఉపశమనం కలిగి స్తుందని..కీరను తీసుకోవడం ద్వారా కొన్ని వ్యాధులు దరిచేరవని వైద్యాధికారులుంటున్నారు.

# నేడు వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో బహిరంగ వేలం పాటలు




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** కందిమల్లాయపల్లె గ్రామాల వెలిసి ఉన్న జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు నేడు సోమవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. భక్తులు సమర్పించుకున్న తల వెంట్రుకలు వసూలు చేసిన హక్కున కు 25,00000 డిపాజిట్ పోలేరమ్మ వద్ద టెంకాయలు అమ్ముకొను హక్కునకు లక్ష రూపాయలు డిపాజిట్, పోలేరమ్మ వద్ద కొబ్బరి ముక్కలు వసూలు చేసుకొను హక్కునకు, 75000 డిపాజిట్, లెట్రిన్లు పరిశుభ్రం చేసుకుని రుసుము వసూలు చేసుకొను హక్కునకు (పార్కు వెలుపల గల) 75000 డిపాజిట్, మఠం నందు లెట్రిన్లు పరిశుభ్రం వసూలు చేసుకునే హక్కునకు 50 వేలు డిపాజిట్, పాదరక్షలు భద్రపరచుట కొరకు రుసుము వసూలు చేసుకునే హక్కునకు 50000 డిపాజిట్, డార్మెంటరీ హాల్ లాకర్ (టిటిడి వద్ద) వసూలు చేసుకొనుక్కునకు 100000 డిపాజిట్, లెట్రిన్లు పరిశుభ్రం చేసుకుని రుసుము వసూలు వసూలు చేసుకుని హక్కునకు (టీటీడీ సత్రం నందు) 50000 డిపాజిట్ ,పుస్తకముల విక్రయించు కొనుక్కునకు100000 డిపాజిట్ చెల్లించి పాటలో కూర్చోవలను సరైన బిడ్ రాని యెడల బిడ్ నిలుపుదల చేయుటకు గాని లేదా వాయిదా వేటకు గాని కారణం తెలపకుండా పాటను నిలుపుదల చేయుటకు మటన్ బిట్ పర్సన్ వారికి అధికారం కలదు. వివరాల కొరకు 9502986023, 9652216023 హెచ్చు పాటదారుడు నికీ తల వెంట్రులకు 1-6-2025 నుంచి 31-05-2026 వరకు మిగిలిన8 వేలం పాటలు హెచ్చుదారులు 1-04-2025 నుండి 31-03-2026 వరకు ఒక సంవత్సరం పాటు నడపుకోవచ్చునని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ మహేష్ బృంగి






కమలాపురం మేజర్ న్యూస్ మారుమూల ప్రాంత పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే మా వంతు ప్రేమ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహేష్ బృంగి తెలిపారు ఆదివారం కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ""ఉచిత వైద్య శిబిరము""" నిర్వహించరు ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహేష్ బృంగి, డాక్టర్ జాకోబ్, డాక్టర్ షాహిస్తా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ బృంగి మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలకు మా వంతు సహాయంగాను ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అలాగే కడప కడప పట్టణంలో మా ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వంద పడకలు ఏర్పాటు చేయగలిగానామనారు ఇందులో మేజర్ గా జనరల్ మెడిసిన్ విభాగము, జనరల్ సర్జరీ, గైనిక్, ఆర్థో విభాగము, చిన్నపిల్లల విభాగము ఉన్నాయన్నారు.. ఆర్థో విభాగంలో ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్ (ఈ హెచ్ ఎస్) ద్వారా ఉచిత సేవలు అందించవచ్చని తెలిపారు..డాక్టర్ జాకోబ్ మాట్లాడుతూ పేద ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం గురించి అవగాహన కల్పించడమే మా హాస్పిటల్ యొక్క ఉద్దేశం అన్నారు.. ఈ వైద్య శిబిరానికి ఎముకలు నరములకు సంబంధించిన వ్యాధిగ్రస్తులు మరియు ఇతర వ్యాధిగ్రస్తులు దాదాపు 200 పైబడిన ప్రజలు పాల్గొని తమ వ్యాధికి సంబంధించిన మందులను ఉచితముగా తీసుకువెళ్లారు.. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ట్రస్ట్ సభ్యులు విగ్నేష్,సునీల్, వీరశివా రెడ్డి, శీలం శ్రీనివాసులు ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది కళ్యాణ్, లక్ష్మి నరసయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షుడిగా పగడాల నరసింహ నియామకం..!



బద్వేల్ మేజర్ న్యూస్ .బద్వేల్ మున్సిపాలిటీ బద్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పగడాల నరసింహను నియమించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైయస్.షర్మిల జారీచేసిన ఆదేశాల ప్రకారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎండి విజయ జ్యోతి గారు నియామక పత్రం న్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బద్వేల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. నేను గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధిగా పనిచేయడంతో నాకు ఈ పదవి కేటాయించడం జరిగిందని నాకు ఈ పదవి రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన మా నాయకురాలు ప్రస్తుత కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు అచ్యుత రాజు కి ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి కి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కలుపుకొని పనిచేయడంతో పాటు రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో మా సత్తా చాటేందుకు మా వంతు కృషి మేము చేస్తామని ఆయన తెలిపారు.

# ఉమ్మడి ఆస్తులు పంచడం లేదని బాధితుల ఆరోపణ

కడప జిల్లా కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన పంగా నాగమ్మ, పిచ్చిరెడ్డి కుమారుడు నారాయణరెడ్డికి రావాల్సిన ఉమ్మడి ఆస్తిని పంచి ఇవ్వకుండా తన సొంతంచేసు కోవాలనే దురుద్దేశ్యంతో పంగా నారాయణరెడ్డి, శివశంకర్ రెడ్డి అనేక కుట్రలు చేస్తున్నారని, అందుకు పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యక్షంగా సహకరిస్తూ మాకు న్యాయం చేయడానికి నిరాకరణ చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 140లో పంగా పిచ్చిరెడ్డి ఆస్తి, భూములు ఉన్నాయన్నారు. పిచ్చిరెడ్డి కిఇద్దరు భార్యలు మొదటి భార్య కు నలుగు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు కలరు. ఇందులో పంగా చంద్రారెడ్డి, చిన్నపురెడ్డి, వెంగల్ రెడ్డి,దుగ్గిరెడ్డి కలరు.దుగ్గిరెడ్డి పిల్లలు అయిన పంగానారాయణరెడ్డి, శివశంకర్ రెడ్డిలు ఉమ్మడి ఆస్తులు, భూములు ఎవ్వరికీ దక్కకుండా సొంతం చేసుకోవాలని ఒక ప్లాన్ ప్రకారం ముందుగా ఇంటి స్థలం ఆక్రమణకు జేసీబీ, ట్రాక్టర్ లతో మట్టి తోలి చదునుకు దిగడంతో పిచ్చిరెడ్డి కుమారుడు నారా యణరెడ్డి, నాగమ్మ అడ్డుకోవడంతో వారిపై దౌర్జన్యం చేస్తూ,భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.మమ్ములను ఒంటరిగా చిక్కించుకుని చంపేందు కు తన మనుష్యులతో అన్వేషణ చేస్తున్నారన్నారు.మాకు రావాల్సిన భూములు, ఇంటి స్థలములు సర్వే చేసి భాగ పరిష్కారం చేయమని రెవెన్యూ అధికారుల దగ్గరకుకాళ్ళు అరిగేలా తిరిగినా కనికరం లేదని, వాపోయారు.దుగ్గిరెడ్డి ఉద్యోగం చేస్తున్నప్పుడే 3 ప్రభుత్వ బిల్డింగ్ లు తీసుకున్నారన్నారు.పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయమంటే అక్రమాలకు పాల్పడిన వారికే మద్దతు ఇస్తున్నారని,పేదో ళ్ళు బ్రతకవద్దా అని ప్రశ్నించారు. ఇలాగే మాకు న్యాయం చేయకుంటే తహశీల్దార్ కార్యాలయం ఎదుట మా భార్య,పిల్లలందరూ కలిసి ఆత్మహత్య చేసుకుంటామని, అప్పుడే వారికి ఇవ్వమని కన్నీటి పర్యంతమయ్యారు.

# బ్రైట్ మైండ్ స్కూల్లో సైన్స్ దినోత్సవ ప్రదర్శన వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జాతీయ సైన్స్ దినోత్సవం లో సందర్భంగా బ్రైట్ మైండ్ పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులతో వివిధ అంశాల పైన సైన్స్ ద్వారా తయారు చేసుకుని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ఉపాధ్యాయ బృందం సహకారముల తో ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా సైన్స్ తో ఉపయోగపడే అనేక ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. సైన్స్ ద్వారా ప్రపంచం ఎంత అడ్వాన్సుగా ముందుకు వెళ్తున్నప్పటికీ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలను అరికట్టలేక పోవడం విచార కరం. దీనిపై ఒక గేయాన్ని విద్యార్థులు పాడి వినిపించారు. సైన్స్ ప్రదర్శనలలో ముఖ్యమైనవి టెలిస్కోప్, వాతావరణానికి సంబంధించిన అంశాలు, వాతావరణ సమతుల్యతను వివరించే అగ్నిపర్వతం, వాటర్ టెస్టర్ అయోధ్య రామ మందిరం, పార్లమెంటు వివిధ కథకాలు దర్పణాలకు సంబంధించినవి వాన నీటి సంరక్షణ జీవశాస్త్ర సంబం ధించి వివిధ రకాల పటాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇవన్నీయు విద్యార్థులు తయారు చేసి సాయంత్రం వరకు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలనుపాఠశాల్లోని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చాలా ఆసక్తి కరంగా తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ముని మనవడు శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి తమ్ముడు శ్రీ సంపత్ కుమార్ స్వామి తిలకించారు. తదితరులు ఉన్నారు. చైర్మన్ లు కరెస్పాండెంట్ ఉపాధ్యాయులు నరేష్, ఆదినారాయణ, చిన్ని ఉన్నారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన






పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. శ్రీపతి చిన్న బాలుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి వారి సహకారంతో డ్యాన్స్ మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం ఆద్వర్యంలో వారి చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నమో నమః శివాయ అంటూ సాగే ఈ పాటతో మొదలై ఎర్ర ఎర్ర పారాణి పెట్టి మమ్ము పాలించగా వచ్చే గంగో రేణుక తల్లి, మా లడ్డు గాని పెళ్లి, అలిబిల్లి సోకులది సిత్తమ్మి...,ఇట్స్ ఎ బ్లాక్‌బస్టరు పొంగలూ..నల్లకండ్ల అద్దాలు తొడిగిన పోరి తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పీరయ్య మృతి పార్టీకి తీరని లోటు

## కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి



కడప సిటీ మేజర్ న్యూస్. బాలకృష్ణ అభిమాన సంఘం కడప జిల్లా అధ్యక్షుడుమాజీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



మిత్రుడు పోతుగంటి పీరయ్య హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ మృతి చెందిన వెంటనే కడప శాసనసభ్యురాలు ఆర్.మాధవిరెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి హుటాహుటిన హైదరాబాద్‌కు పోయి పీరయ్య పార్టీవ దేహానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిరయ్య మృతి చెందడం బాధా కరం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా మన్నారు. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియ చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు ఇబ్బందులు వచ్చినా తెలుగు దేశం పార్టీని అంటిపెట్టుకొనే ఉన్నాడని వారు తెలిపారు ఎన్నికల సమయంలో చాలా గట్టిగా తెలుగుదేశానికి నిలబడి పని చేశాడని అన్నారు వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిని బయటకు తీసి సామాన్య పేదలకు అందుబాటులో ఉపాధి కూలీల డబ్బులు ఇప్పించేవారని వారు తెలిపారు. పీరయ్య కు తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి నుండి జిల్లా వరకు. సంబంధాలు ఉన్నాయని అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిని ఎవరు పిలిచినా తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే నాయకుని కోల్పోవడం చాలా బాధాకరమని వారు తెలిపారు.


# ఆర్య వైశ్య కార్పొరేషన్‌కు రూ.515.95 కోట్లు కేటాయింపు.!

## కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య



బద్వేల్ మేజర్ న్యూస్. ఇటీవలరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఆర్య వైశ్య కార్పొరేషన్‌కు రూ.515.95 కోట్లు కేటా యించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వంతోనే అన్నివర్గాల కులాల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బడ్జెట్లో నిరుపేదలైన ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిధులు కేటాయించడమే ఇందుకునిదర్శనం అన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభు త్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పో రేషన్ నిధుల కేటాయింపు ద్వారా మరోసారి రుజువైందన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్య వైశ్య నిరుపేదయువతకు విద్య ఉపాధి అవకాశాల కోసం వారి అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తామని 0 ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య తెలియజేశారు.


# ఉపరాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ భూమి రెడ్డి



వులివెందుల మేజర్ న్యూస్ ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్ ఖడ్‌ను శంషాబాద్ లో బీర రవిచంద్ర కుమారుని రిసెప్షన్ కు హాజరైన ఆయనను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వారితో పలు విషయాలు వారి దృష్టికి తీసుకువెళ్లి చర్చించారు అనంతరం వారు సానుకూలంగా స్పందించి రాంగోపాల్ రెడ్డి తెలిపిన విషయాలు పరిష్కరించే విధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తోటంశెట్టి చంద్రశేఖర్


## యువజన అధ్యక్షుడిగా రాయవరం వెంకటసుబ్బారావు



వేంపల్లి మేజర్ న్యూస్: పట్టణంలో ఉన్న 120 సంవత్స రాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం నిర్వ హించిన జనరల్ బాడీ సమా వేశంలో ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా తోటం శెట్టి చంద్రశేఖర్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూట ఇబ్బంద్రు నగర ఆర్యవైశ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షు లుగా రాయవరం వెంకట సుబ్బారావు (సుబ్బు) ఎన్నికయ్యారు. ఈనెల 9వ తేది ఆదివారం అమ్మవారిశాలలో నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయ నున్నారు. వారు మాట్లాడుతూ వాసవి మాతా ఆశీస్సులతో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# 14న జనసేన పార్టీ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలి

## సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్




వేంపల్లి మేజర్ న్యూస్: ఈ నెల 14వతేదీన పీఠాపురంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయా లని ఆ పార్టీ పులివెందుల నియో జకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ తెలిపారు దీనికి సంబం ధించి తమ పార్టీ కడప పార్లమెంటు సమన్వయ కర్త,జన సేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటం శెట్టి నాగేంద్ర ను దాసరి రవిశంకర్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పీఠా పురం సభ పైనే యావత్ భారత దేశం చూపు పెట్టిందన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు.నాగేంద్ర సలహాలు, సూచనలు మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావా లని పిలుపు నిచ్చారు.పీఠాపురం ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నదే తమ లక్ష్యమని దాసరి రవిశంకర్ తెలిపారు

# ప్రభుత్వం పప్పు శనగలకు మద్దతు ధర రూ.6338లు ప్రకటించాలి




యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో రైతు జిల్లా అధ్యక్షులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, క్వింటాకు 6338 రూపాయలుచెల్లించి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలా కొనుగోలు చేయని పక్షంలో మూడో తేదీ యర్రగుంట్ల ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతులతో ఆందోళన నిర్వహిస్తామని, ఆందోళనకు పప్పు చెంగలు అందించిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఎం నారాయణ, నియోజక వర్గ సిపిఐ సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సమితి అధ్యక్షులు మహానంద రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి సుబ్బయ్య రైతులు టీవీరమణారెడ్డి జయరామిరెడ్డి సుబ్బయ్య పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను నిరాశపరచిన బడ్జెట్

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని



బద్వేల్ మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కడప జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యంగా యువతకు భరోసా లేదని సూపర్ సిక్స్‌లో భాగమైన నిరు ద్యోగ భృతి లేదని ఎన్నికల హామీలలో వాలం టీర్లకు ఇచ్చిన హామీ లేదని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడి యం చిన్ని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ముఖ్యంగా కడప జిల్లా ప్రజలు రాష్ట్ర బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు తీరా బడ్జెట్ చూస్తే ఆశలపై నీళు చల్లినట్టు అయింది అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతికి నిధుల కేటాయిస్తారు అను కుంటే పంగనామాలు పెట్టారన్నారు. ఎన్నికల హామీలలో రాష్ట్రంలోని వాలం టీర్లను పదివేల రూపాయలు జీతం పెంచి వాళ్ళ ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి తీరా గడిచిన ఇన్ని నెలలైనా వాలం టీర్లను గాలిలో పెట్టార న్నారు. రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీ ఓసే లేదన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో యువజన హామీ అయిన కడప ఉక్కు పరిశ్రమకు నిధుల కేటాయించాలని ఇక్కడ ప్రాంత నిరుద్యోగ నిర్మూలనకు చర్యలు చేపట్టాలని నిరుద్యోగ భృతి నిరుద్యోగి 3000 రూపా యలు ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు పరచాలని డివైఎఫ్ఐ పార్టీ తరఫున జిల్లా అధ్యక్షుడు చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామన్నారు.

# పెద్దిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత గుండే వైద్య శిబిరం



బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పెద్దిరెడ్డి మాధవరెడ్డి గారి సహకారంతో శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని డాక్టర్ సాహెబ్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నానబాల వెంకటేశ్వర్లు, కె.వి సుబ్బారావు కొండపల్లి చిన్నసుబ్బారావు, వైభవ్‌ప్రసాద్, పెద్దిరెడ్డి చిన్న కృష్ణా రెడ్డి గాజులపల్లె శంకర్ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహబూబ్ సాహెబ్ పిచ్చయ్య సత్తార్ అన్వర్ భాష తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

## ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమాలలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్ ) జాతీయ కార్యవర్గ సభ్యులు శోభన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్ పేర్కొన్నారు. మార్చి 1న మాదిగ అమరవీరుల స్మారక దినం సందర్భంగా పోరుమామిళ్ళలోని అంబేడ్కర్ సర్కిల్‌లో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి, క్రొవ్వొత్తులను వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరుల ప్రాణత్యాగాలను కొనియాడుతూ అమరులకు జోహార్లు పలుకుతూ నినాదాలు చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో త్వరలో నే ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న సందర్భంగా అమరుల త్యాగాలను నెమరు వేసుకుంటున్నామని, మాదిగ జాతి ఎప్పటికీ మరవలేదని, వారి ఆశయాల సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ కడప గౌరవ సలహాదారులు సగిలి జాకోబ్ , ఎం ఈ ఎఫ్ పోరుమామిళ్ళ, కలసపాడు కాశినాయన మండలాల బాధ్యులు గడికోట బాలఓబయ్య , సగిలి సుమన్ , సగిలి ప్రసాద్ రావు, సగిలి గురయ్య , ఆవులూరి గురయ్య, రాయపాటి ప్రసాద్, దాసరిపల్లె దేవరాజు, యంబడి ఈశ్వరయ్య , తిరివీధి జయరాములు , పి. యస్వీ ప్రసాద్ , సగిలి కొండయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగలు అంతరించిపోతే మానవ జాతి ఏమవుతుందో తెలుసా?





పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : "ప్రపంచంలో తేనెటీగలు అంతరించిపోత్సే తర్వాత నాలుగేళ్లలో మానవ జాతి కూడా కనుమరుగవుతుంది", ఇది తేవిటీగల గురించి ఐన్‌స్టీన్ కోట్ గా చెబుతుంటారు. బన్ స్టీన్ ఇలా చెప్పినట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ, తేనెటీగలు లేకపోతే ప్రపంచ ఆహారోత్పత్తికి తీవ్ర నష్టు వాలు కున్నది మాత్రం కాదనలేని వార్తము ఆహార ఉత్పత్తి పోషకాహారం పెంతో పాటు ఆకలితో పోరాడడంలో తీసిటీగల ప్రాధాన్యాన్ని గుర్తింది. 2018 ముంచి ఏటా మే 20వ తేదీని ప్రముచ తేనెటీగం నినోత్సవంగా నిర్వహిస్తున్నారు. వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, కొన్ని రసాయన ఎరువులు, పురుగుమందు వాడకం, వాయు కాలుష్యం కారణంగా కేవిటీగల సంఖ్య తగ్గిపోకోండని ఇక్కరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ చెబుతోంది. మానవ కార్యకలాపాల పల్ల తేనెటీగల తరహాలోనే సీతాకోకచిలుకలు, గర్భలు హమ్మింగ్ బర్డ్ వంటి పరాగ సంపర్క జీవులకు ముప్పు ఎక్కువగా పొంచి ఉందని తెలిపింది. ప్రపంచ ఆహారోత్పత్తిలో తేనెటీగల పాత్ర ఏమిటి? తేనెటీగలు లేకపోతే ఏమవుతుంది? తేనిఖీగలపై ఆధారపడిన ఆహారోత్పత్తి ఇక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ నివేదిక ప్రకారం. ప్రపంచంలోని మొత్తం వ్యవసాయ భూమిలో శాతం లేదా మానవ ఆహార ఉత్పత్తిలో మూడింట ఒక వంతు తేనెటీగల వంటి జీవులపై ఆధారపడి ఉంటుంది పుప్పొడి రేణువులు ఒక పుష్పం నుంచి మరో పుష్పం కిలాగానికి వేదికప్పుడు పరాగ సంపర్యం జరుగుతుంది. దీని వల్ల కాయలు, గింజలు తయారవుతాయి. తేనిరీగలు, సీతాకోకచిలుకల వల్ల 80 శాతం మొక్కల పరాగ సంపర్యం జరుగుతుందని రాసమితి తన నివేదికలో పేర్కొంది. పువ్వు నుంచి మకరందాన్ని సేకరించేప్పుడు తేనెటీగల పాదాలకు అంటుకునే పచ్పిడి అవి ఉన్న పూలపై వాలినప్పుడు వాటికి వ్యాపిస్తుంది. అడవులు (ఏదారి ప్రాంతాల్లో పచ్చదనం, నీటి వనికలంటే ప్రాంతం) విస్తరణకు ప్రధాన కారణం. ఒక పువ్వు నుంచి పుప్పొడిని ఇతర పూలకు చేర్చడం ద్వారా తేనెటీగలు మొక్కలకు గొప్ప సాయం చేస్తున్నాయని చెప్పవచ్చు 'తెనిటీగలు లేకపోతే, కూరగాయాలు, నూనెగింజల వంటి పంటలు మాత్రమే కాకుండా బాదం పాల్నెట్ కాఫీ, కోకో బీన్స్, టమోటాలు, యాపిల్స్ తదితర మొక్కల పరాగ సంపర్యం దెబ్బతింటుంది. ఇది మానవ ఆహారంలో పోషకాహా లోపానికి దారితీస్తుంది" అని ఇక్కరాజ్యసమితి నివేదిక పేర్కొంది. కాంట్టి, తేనెటీగలు కేవలం ఉత్పత్తికి మాత్రమే కాకుండా ప్రపంచ ఆహార ఉత్పత్తికి చాలా కీలకం అంతరించి పోయిందనుకున్న ఈ 'పర్వత రత్నం మళ్లీ కలిపించింది. ఎక్కడంటే. బిడ్డ చనిపోయి మూడు నెలలైనా మరిచిపోలేక పోతున్న తల్లి జీ, ఏం చేసిందంటే బర్డ్ ఫ్లూ అంటే ఏంటి, ఈ వైరస్ సోకిన ఆవు పాలు గొప

## తేనెటీగల ప్రాముఖ్యత

"మనసుమాలు తేనెటీగలను మాత్రమే కాదు, ఎన్నో కీటకాలను జీవులుగా పరిగణించను. ఈ ప్రపంచంలో తేనె ఇవ్వడానికి మాత్రమే తేనిటీగలు ఉన్నాయని చాలా మంది అనుకుంటారు" అని కాలమిస్ట్ ఎ పణ్మకానందం అన్నాడు."ఈ ప్రపంచమంతా కీటకాలతో వండిపోయి ఉంది. ఇప్పటికి చాలా కీటక జాతులను కనుక్కోలేదు. కీటకాల్లో జేనిటీగలు చాలా ముఖ్యమైనవి. అవి సేకరించి పెట్టి తేనెను మనుపులు మధురంగా భావిస్తారు. దా ఔషధ గుణాలు గురించి తర్వాత మాట్లాడుకుంటాం అని ఆయన అన్నారు. "పరిగ సందనుల కోసం మనుషులు కెనెటీగలను కాపాడాల్ని. అవి ప్రపంచంలోనే అత్యుత్తమ పరాగ సంపర్క జీవులు, తేనెటీగల వల్ల పరాగ సంవర్యం జరగకపోతే మొక్కలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అప్పుడు ఆహారోత్పత్తి కూడా తగ్గిపోతుంది. ఇది మానవ జాతి వినాశనానికి కాంపా అవుతుంది" అని సణ్యకాండ అన్నారు. "పూలలోని పుప్పొడి, మకరండం తేనెటీగలకు ఆహారం అని అకరిగా ఉన్నప్పుడు వాటిని ఆహారంగా తీసుకుంటాయి. పూలు వికసించనీ శీతాకాలంలో ఆహార కొరకను అధిగమంచేందుకు తేనెటీగలు తేనెను సేకరిస్తాయి. కృత్యం ద్వారా అది పూలు లేదా మకరందం దొరికే దిశను తెలియజేయగలవు" అని సణ్ముతానందం చెప్పారు. ఉదాహరణకు, తేనెటీగలు ఎత్తులో ఎగురుతూ జోకను ఊపితే సూర్కుడి దిశలోనే ఆచారం ఉందని, కి చూస్తూ తోక తినితే సూర్యుడికి వ్యతిరేక దిశలో ఆహారం అందని అర్థం జంతువులపై అధ చేసిన నిపుణులు కార్ల్ నాన్ తేనెటీగల నృత్యం గురించి వివరించారు. కీలకాలపై చేసిన పరిశోధనలకు గానూ 1973లో ఆయనకు నోవెల్ బహాయతి లభించింది. "తేనెటీగలు ఎక్కువ సువాసన వెదజల్లే అందమైన మల్లె, గులాబీ వంటి పూల కోసం నితడవు శ్రీనిరీగలు ఎక్కువగా మారీమిడి పూలు, పొద్దుతిరుగుడు పూలు, నువ్వులు, మునగ పూల వంటి వాటి కోసం వెతుకుతాయి. ఏ రుతువు పూలు పూస్తాయో కూడా వారికి తెలుసు పసిగట్టడం ద్వారా కూడా తేనెటీగలు పూలు, లేదా తమ ఆహారం ఎక్కడుందో గ్రహిస్తాయి. ఇవి అత్యంత బొక్యం కలిగిన జీవులు, అవి ప్రత్యేకమైన పూలను పసిగట్టి వాటి నుంచి మాత్రమే మకరందాన్ని సేకరిస్తాయి. ప్రతి ఒక్కటి తేనెను సేకరిస్తాయి. అత్యాధునిక ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో నివసించేందుకు వీలుగా తరతులైను నిర్మించుకుంటాలు ఇలాంటి తేనెటీగలను మనుషులు చాలా సాధారణ కీటకాలుగా భావిస్తారు. వాటి గురించి కనీసం పట్టించుకోకుండా, వాటిన వాళనం చేసేందుకు సిద్ధంగా ఉంటారు" అని సుఖదం చెప్పాడు. సెక్స్ సమస్యలను తీర్చే ఈ సముద్ర జీవులకు ఎందుకంత డిమాండ్? ఆకు పసరుతో సొంతంగా వైద్యం చేసుకున్న ఒరంగుటాన్స్.. ఎప్పుడూ చూడని దృశ్యం ఇది.... ఎంపాక్స్ వ్యాధి ఏంటి? ఇది మళ్ళీ ఎందుకు విజ్బంభిస్తోంది? కాలమిస్ట్, వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ షణ్ముకానందం తేనెటీగలకు పొంచివున్న ప్రమాదాలు మానవుల వల్ల ఎన్ని విధాలుగా దేనిటీగలు అంతరించిపోతున్నాయో వివరించారు. డాక్టర్ ప్రియదర్శనన్ ధర్మరాబద్ ఆయన అశోకా ఫౌండేషన్ ఫర్ ఎకాలజీ అండ్ ఎన్విరాన్మెంటల్ రీసర్స్ సీనియర్

న్నారు. వెంగళూరుకు చెందిన అశోకా ఫౌండేషన్ ఐయోడైవర్సిటి కన్జర్వేషన్ (జీవవైవిధ్య పరిరక్షణ), సస్టైనబుల్ డెవలప్ మెంట్లో పరిశోధన చేస్తోంది.

వావరణ మార్పులు

"వాతావరణ మార్పు ఒక ముఖ్యమైన సమస్య వరణంలో మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం పిల్ల తేనెటీగల జీవక్రియ రేటు కూడా పెరుగుతుంది. దీనివల్ల ఆహార సేకరణను తేనెటీగలు సాధారణం కంటే

ఎక్కువ శక్తి అచ్చు చెస్తాలు తేనెటీగలు తాము సేకరించిన తేనెను తేనెకులైలో పోసి, అరబెట్టుకునేందుకు రెక్కలను ఊపుతాయి. దీని ద్వారా అని తేనెకులై ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుతాయి.

తుట్టెలో ఉష్ణోగ్రతలు పెరిగితే అని బతకరం కష్టసుపుతుంది అలాగే ఐ మార్పులు పూల ఉత్పత్తిని కూడా ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు వసంత దుతువులో పూలు ముందుగా పూస్తే తేనెటీగలు వాటి నుంచి ఆచారం సేకరించుకోలేవు తద్వారా వసంత మితుపులో అవి ఆవారం లేక చనిపోతాయి" అని కార్టన్ దర్శన్ చెప్పారు. పాడుతిరుగుడు మొక్క పరాగ సంపమ్మలలో తేనెటీగలు కీలకపాత్ర పోపిస్తాయి. పొద్దుతిరుగుడు పూలు వికసించే సమయంలో పరాగ సంపర్కం బాగా జరిగితే అధిక దిగుబడులు వస్తాయి.గత ఏడాదీ తమిళనాడులోనికీ జిల్లాలో 500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేశారు. కానీ తేనెటీగల సంఖ్య నాగా తగ్గిపోవడంతో తమిళనాడు వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అధ్యర్యంలో రైతులకు కృత్రము పరా సంపర్కానికి సంబంధించిన రెండు పద్ధతులను నేర్పించి అమలు చేశారు కానీ ఇలాంటి కృత్రిమ పరాగ సంపర్పిపద్ధతులు అంత ప్రభావవంతమైనవి కావు పంట దిగుబడి, నాణ్యత, పోషకాలు అలాగే జీవవైవిధ్యానికి కూడా పెద్దగా క్టర్ క్రియదర్శన్ చెప్పారు. ఈ అరుదైన పాములు 2,000 కి.మీ. దాటి మారత్ ఎలా వేరుతున్నాయి? ఏడేళ్ల పాటు దీన్ని మగ హిప్పో అనుకున్నారు, కానీ జర్మనీకి 20 వేల ఏనుగులను పంపిస్తామని జోబ్స్ నా ఎందుకు హెచ్చరించింది? డాక్టర్ ప్రియదర్శనన్ ధర్మరాజన్ పురుగుమందుల వాడకం "కొన్ని రకాల పురుగుమందులు, కలుపు నివారణ పర వాడడం వల్ల తేనెటీగలు చనిపోవచ్చు. లేదా బలహీనంగా మారవచ్చు నన్నడిగితే, అవి తెనెటీగల వాయనానికి ప్రధాన కారణమని చెబుతా" అని డాక్టర్ డ్రైయదర్శన్ చెప్పారు కెనెటీగల వాసాల్లో మార్పు "రేవిటీగలు ఆహారం, పరాగ సంపర్యం కోసం. పూలు, మొక్కలపైకి నాలుతాయి పంటలు వండే భూములు నాశనమైతే అవి కూడా ఆహారం లేక అంతరించిపోతాయి. సాధారణ తేనెటీగల తరహాలో అడవి తేసిటీగలకు పెద్ద ఆవాసం అవసరం. ఒకవేళ అరవులు, చెట్లు నాటిసమైతే, వాటి ఆవాసాలు, ఆహార సేకరణ ప్రదేశాలు కూడా నాశనమవుతాయి. విదేశాల్లో అయితే, సగరాల్లోనూ కేనెటీగల కోసం పరాగ సంపర్క ప్రదేశాలను పార్పులను ఏర్పాటు చేస్తారు. ఇలాంటి విధానాలను డ కూడా అసులు వేయాలి గ్రామాల్లోని చిన్నచిన్న అడవులను కాపాదాలి" అని డాక్టర్ ఫ్రియదర్శనన్'తేనెటీగల చుట్టూనే ప్రపంచం'

తేనెటీగల సంఖ్య తగ్గితే, మొదట ప్రభారం పడేది మనుషుల పైనే కాంమిస్ట్, వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌కా హెచ్చరిస్తున్నారు. "మానవ జాతి మనుగడ నుండి మిలియన్ సంవత్సరాల కిందటి ఈ%డప్రపంచంలో కీటకాలు ఉన్నాయి. మనుషులు దీనిని గ్రహించి ప్రకృతిలో మమేకమై జీవించినప్పుడే సస్టైనబుల్

డెవలప్మెంట్ సాధ్యమవుతుంది మన చుట్టూ ఉన్న పచ్చని అడవులు, చెట్లు, మొక్కలను సంరక్షించడం ద్వారా తేనెటీగల కీటకాల మనుగడకవరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



# ఘనంగా కార్తీక్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం


## ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు దాదాపీర్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ విద్యార్థులు ఇష్టపడి చదివి అభివృద్ధి బాటలో పయనించాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పిలుపునిచ్చారు. ఆదివారం పోరుమామిళ్లలోని కార్తీక్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో నాయిబ్ రసూల్ అధ్యక్షతన, దాదా పీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రత కోసం ధ్యానం, యోగా చేయాలన్నారు. ఇంతవరకు వృధా అయిన సమయం కోసం ఆలోచించకూడదని, అలాగే మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిరంతరాయంగా కాకుండా గంటకు 10 నిమిషాల విశ్రాంతి తీసుకుంటూ చదువుకోవడం మంచిదన్నారు. బృంద చర్చలతో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి 6 నుండి 7 గంటల పాటు నిద్రపోవడం ఆరోగ్యానికి మంచిది అన్నారు. పరీక్షల సమయంలో మాంసాహారం తగ్గించి తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు అధికంగా తీసుకోవాలన్నారు. ఈర్ష్య, అసూయ,కోపం ద్వేషం వంటి రుగ్మతల వలన మతిమరుపు వస్తుందన్నారు. పరీక్షలు ముగిసే వరకు టీవీలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నారు. చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వలి,షఫీ రంగస్వామి విజయలక్ష్మి, అహల్యా బాయ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడం హర్షణీయం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్:గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు (ఆశా కార్య కర్తలు)పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని,30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి పదవీ విరమణ తర్వాత 1 లక్షా 50 వేల రూపాయలు గ్రాట్యుటీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయ మన్నారు తులసి రెడ్డి.42,752 మంది ఆశా వర్కర్లు లబ్ధి పొందడం 180 రోజుల పాటు ఇచ్చే ప్రసూతి సెలవుల సమయం లో వేతనం ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం అన్నారు. ఆశా వర్కర్లు ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నారు.ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్స హించడం, పిల్లలకు రోగనిరోధక టీకాలు వేయించడం, ప్రాథమిక చికిత్స అందించడం తదితర అనేక ఆరోగ్య సంబంధమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఇల్లూ ఒక ఆరోగ్య సదనం అయ్యేటందుకు ఆశా వర్కర్లు కృషి చేస్తారని వారికి ఎంత చేసినా తక్కువే అని తులసి రెడ్డి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించిన విధంగానే అంగన్ వాడీల సమస్యలను కూడా పరిష్కరించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మార్చి 10న చలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయాలి : సిఐటియు



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మైలవరంలోని మ్యూజియం వద్ద సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్ సోమవారం కరపత్రాలను అంగన్వాడి టీచర్స్ యూనియన్ నాయకులతో విడుదల చేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్రంలో నెలకొన్న అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇ చ్చి అధికారం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొ మ్మిది నెలలు కాబోతున్న ఇంతవరకు అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించడంలో లోపం ఉందని తెలియజేశారు. ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందని అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి వేతనాలు పెంచలేదు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వా డీలకు గ్రాట్యూటి అమలు చేయాలని చేసిన తీర్పు ఇంకా అమలు చే యలేదు. అంగన్వాడి వర్కర్స్‌కి వేతనాలు పెంచి కనీస వేతనం 26, 000 ఇవ్వాలని గ్రాట్యూటీ అమలు చేయాలని, 3-6సంవత్సరాల పిల్ల లకు ఈ కేవైసీ రద్దు చేయాలని పెండింగ్‌లో ఉన్నటువంటి టి.ఎ, డి.ఎలు అమలు చేయాలని ఏర్పాటుకు హెల్పర్‌లకు ప్రమోషన్ ఇవ్వాల ని అంగన్వాడి సెంటర్ల వద్దకే రేషన్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమానమే తన అమలు చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కార్యకర్తల డిమాండ్స్ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ.వినయ్ కుమార్, సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు పాల్గొన్నారు.

# మెగా ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన..!



బద్వేల్ మేజర్ న్యూస్ . బద్వేలు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేషణ స్పం దన కలిగిందని సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతోకీర్తిశేషులు పెద్దిరెడ్డి మాధవరెడ్డి గారి జ్ఞపకార్థం వారి కుమారులు చెన్నకృష్ణారెడ్డి, ఆనంద్ మోహన్ రెడ్డి గార్ల ఆర్థిక సహకారం తో నెల్లూరులోని కిమ్స్ ఆసుపత్రి గుండె వ్యాధుల నిపుణులు డా.సాహెబ్‌పీర్ అభివృద్ధి సాధన కమిటీ ఆహ్వానం మేరకు ఉచిత వైద్య శిబిరానికి కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు భాస్కర్ రెడ్డి,డా.గోపాలకృష్ణ మొదట వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం గుండె వైద్య నిపుణులు డా.సాహెబ్ పీరా బద్వేర్ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు దాదాపుగా250 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారిలో అవసరమైన వారికి75 మందికి ఇ.సి.జి పరీక్షలు,150 మందికి షుగర్ రక్త పరీక్షలు, వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు బి.పి పరీక్షలు ఉచితంగాచేయడమైనది. మా సంస్థ కోరిక మేరకు ఈ కార్యక్రమంనికి ఆర్థిక సహకారం అందిం చిన దాతలు చెన్నకృష్ణారెడ్డి,అనంత్ మోహన్ రెడ్డి,పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, బద్వేలు గురుమూర్తి,గౌరవాధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, కొండపల్లి చిన్న సుబ్బారావు,మహబూబ్ సాహెబ్ కోశాధికారి పాలేటి శ్రీని వాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, సత్తార్, అన్వర్ బాష, కార్యదర్శులు వెంగల్ రావు,నాగార్జున,బాల గురన్న పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావన లేక పోవడం దురదృష్టకరం



వేంపల్లె, మేజర్‌న్యూస్: శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసం గించిన గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆర్థిక అంశాలపై ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి చెప్పారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ప్రముఖ పాత్రను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు పోషించారని చెప్పారు. అలాగే ఉద్యోగుల ఆకాంక్షలైన వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపు, 12వ వేతన సవరణ ఏర్పాటుపై గవర్నర్ ప్రసంగంలో లేక పోవడం శోచనీయమ న్నారు. అలాగే కమిషన్ నియామకం, మధ్యతర భృతి ప్రకటన, కేంద్రం యుపిఎస్ ప్రకటించిన పరిస్థితులలో గత పాలకలు ప్రకటించిన జిపిఎస్ విధానాలను సమీక్షించడం అనేది కూడ లేద న్నారు. సిపిఎస్ రద్దు చేసి ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే ప్రకటన కూడ చేయలేదని విమర్శిం చారు. ఆర్థికపరమైన అంశాలపై చర్చిస్తా రని ఎన్నో ఆశలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యా యులకు గవర్నర్ ప్రసంగంలోనే ప్రభుత్వం నిరాశ పరిచిందని చెప్పారు. 6 నెలల పాటు పాలనా పరమైన సమ స్యలను అధిగమించి అనంతరం ఉద్యోగులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తారని ఆశించారని చెప్పారు. కాని వచ్చే ఎడాది కోసం రూపొందించే బడ్జెట్ లో ఉద్యోగుల ఆర్థిక సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందని ఎంతో ఆశగా ఎదురు చూడగా ఆశలు ఆడి ఆశాలు అడినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరటమే శరణ్యమని ఆయన చెప్పారు.